## క్లుప్తంగా

### వలంటీర్ల రాజీనామా



ఎమ్మెల్యే నానిని కలిసిన వలంటీర్లు

ఏలూరు టౌన్: ఏలూరు 21వ డివిజన్‌లోని 37, 38 సచివాలయాల వలంటీర్లు 11 మంది స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. వీరంతా శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నానిని మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్రబాబు వలంటీర్లను గోనెసంచులు మోసుకునేవారు అంటూ హేళన చేయగా, పవన్‌కల్యాణ్ వలంటీర్లను మహిళలను అక్రమ రవాణా చేస్తున్నారంటూ కించపరిచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆళ్ల నాని విజయానికి కృషి చేస్తామని వలంటీర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ల నాని మాట్లాడుతూ వలంటీర్ల త్యాగాలు వృథాగా పోవని, రానున్న జగనన్న ప్రభుత్వంలో వలంటీర్ల సేవలను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామని భరోసా కల్పించారు. నూకపెయ్యి సుధీర్‌బాబు, అన్నపునేని రవికుమార్, వరికూటి మహేష్, ప్రత్తిపాటి తంబి, వితల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

### 26న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): సంతోష్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం ఈ నెల 26న నగరంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ ఏలూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జేపీబీ నటరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్రరావు పేట, రమా మహల్ సెంటర్, సుబ్బమ్మదేవి స్కూల్ ప్రాంతం, కొత్తపేట, చేపల తూము సెంటర్, పవర్‌పేట స్టేషన్ రోడ్డు, చాణక్యపురి కాలనీ ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

### క్రీడాకారిణులకు అభినందనలు



క్రీడాకారిణులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఏలూరు రూరల్ : కస్తూరిబా బాలికల పాఠశాల విద్యార్థినులు జాతీయ స్థాయి ఆటల పోటీల్లో రాణించడం సంతోషంగా ఉందని హెచ్‌ఎం జి.సునీత అన్నారు. రెండు రోజుల క్రితం నూజివీడులో జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్ బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటిన పాఠశాల క్రీడాకారిణులను అభినందించారు. కార్యక్రమంలో సునీత మాట్లాడుతూ కొన్నేళ్లుగా పాఠశాల విద్యార్థులు పలు క్రీడాంశాల్లో రాణిస్తున్నారని, ఇందుకు వ్యాయామ ఉపాధ్యాయులు కె.మురళీకృష్ణ, ప్రసన్న చేస్తున్న కృషి వెలకట్టలేమని తెలిపారు. క్రీడాకారిణిలను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

### ఎస్‌ఎస్‌సీలో కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ



బి.శ్రావణి (507)



ఎం ఎస్తేరు రాణి (506)

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): 10వ తరగతి పరీక్షల ఫలితాల్లో జిల్లాలోని కస్తూరిబా బాలికా విద్యాలయాల విద్యార్థినులు అత్యద్భుత ప్రతిభ కనబరిచారని సమగ్రశిక్ష అభియాన్ జిల్లా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ బి.సోమశేఖరరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కుక్కునూరు, వేలేరు, వేలేరుపాడుల్లో ఉన్న మూడు కస్తూరిబా బాలికా విద్యాలయాల నుంచి 100 మంది పరీక్షలు రాయగా 95 మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. వీరిలో బి.శ్రావణి (వేలేరు కేజీబీవీ) 507, ఎం.ఎస్తేరు రాణి (వేలేరుపాడు కేజీబీవీ) 506 మార్కులు సాధించారని తెలిపారు. కేజీబీవీల విద్యార్థినులు 95 శాతం ఫలితాలు రాబట్టడంలో కృషి చేసిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినులను ఆయన అభినందించారు.

# ఏలూరులో వాడవాడలా అభివృద్ధి పరుగు

- 13వ డివిజన్‌లో రూ.114.5 కోట్ల ఆర్థిక లబ్ధి
- 600 కుటుంబాలకు ఇళ్ల స్థలాల మంజూరు
- రూ.8 కోట్లతో తమ్మిలేరు ఏటిగట్టు రివిట్‌మెంట్
- సచివాలయం, విలేజ్‌క్లీనిక్, రైతు భరోసా కేంద్రం ఏర్పాటు



వైఎస్సార్ విలేజ్ క్లీనిక్




రైతు భరోసా కేంద్రం



పేదల ఇళ్ల నిర్మాణాలు



13వ డివిజన్‌లో గ్రామ సచివాలయం



ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం



ఇందిరాకాలనీలో నిర్మించిన సీసీ రోడ్డు



ఇందిరాకాలనీలో నిర్మించిన సీసీ రోడ్డు

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ 59 నెలల పాలనలో ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని నాయకత్వంలో ఏలూరు నగరంలో వాడవాడలా అభివృద్ధి పరుగు పెడుతోంది. ఏలూరు 13వ డివిజన్‌ను ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేశారు. 25 ఏళ్లుగా ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యకు పరిష్కారం చూపుతూ సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించారు. ప్రజలకు చెంతకే ప్రభుత్వ పాలన చేరువ చేసేందుకు సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌లు ఏర్పాటుచేశారు. వర్షాలు, వరదల సమయంలో ముంపు సమస్యకు చెక్ పెట్టేందుకు తమ్మిలేరు ఏటిగట్టుకు రివిట్‌మెంట్ నిర్మించారు. దీంతో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారు. తాగునీటి సమస్యకు పరిష్కారం చూపారు. ప్రజలకు రూ.114.5 కోట్ల ఆర్థిక లబ్ధి చేకూరింది. మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమని ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారు.

**అభివృద్ధి ఇలా..**

వైఎస్సార్ సీపీ పాలనలో ఏలూరు 13వ డివిజన్‌లో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది. సుమారు 600 మంది పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారు. ఇళ్ల నిర్మాణాలు సైతం శరవేగంగా సాగుతున్నాయి. వైఎస్సార్ కాలనీలో రూ.40 లక్షలతో గ్రామ సచివాలయ భవనం, రూ.25 లక్షలతో రైతు భరోసా కేంద్ర భవనం, రూ.25 లక్షలతో విలేజ్ క్లీనిక్ భవనం నిర్మించారు. తమ్మిలేరు ఏటిగట్టుకు రూ.8 కోట్లతో రక్షణ గోడ నిర్మించారు. రూ.1 కోటి నిధులతో వాటర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణంతో పాటు పైపు ఏర్పాటు చేశారు. మరడాని రంగారావు కాలనీలో రూ.45 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించారు. ఇందిరాకాలనీ, వెంకటాపురం పరిధిలో రూ.2 కోట్లతో సీసీ రోడ్లు, రూ.2.5 కోట్లతో సీసీ డ్రెయినేజీలు నిర్మించారు.

**ఆర్థిక లబ్ధి ఇలా..**

వెంకటాపురం-1, -4 సచివాలయాల పరిధిలో సుమారు రూ.114 కోట్ల మేర లబ్ధి చేకూరింది. 25 సంక్షేమ పథకాల రూపంలో నేరుగా డీబీటీ విధానంలో ప్రజలకు సొమ్ములు చేరాయి. వెంకటాపురం-1 సచివాలయం పరిధిలో డీబీటీ రూపంలో రూ.43.86 కోట్లు, నాన్ డీబీటీ రూపంలో రూ.33.23 కోట్లు లబ్ధి చేకూరింది. వెంకటాపురం-4 సచివాలయం పరిధిలో డీబీటీ రూపంలో రూ.21.46 కోట్లు, నాన్ డీబీటీ రూపంలో రూ.15.94 కోట్లు ఆర్థిక ప్రయోజనం చేకూరింది.

### నా కుటుంబానికి అండగా



నా కుటుంబానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా నిలిచింది. ఐదేళ్ల పాలనలో నాకు ఎంతో మేలు జరిగింది. వైఎస్సార్ చేయూత పథకం డబ్బులతో నేను చిన్న కిరాణా దుకాణం పెట్టుకున్నాను. చిరు వ్యాపారం చేస్తున్నాను. నా కుటుంబానికి ఆర్థికంగా కొంత భరోసా లభించింది. గతంలో ఎన్నడూ ఇలాంటి ప్రభుత్వం చూడలేదు.

– యలమంచిలి నాగలక్ష్మి, 13వ డివిజన్, ఏలూరు

### పథకాలతో భరోసా



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నా పిల్లల చదువులకు అమ్మఒడి సొమ్ములు వేశారు. వైఎస్సార్ ఆసరా పథకంలో లబ్ధి పొందాను. ఇక సొంత ఇంటి కల నిజం చేస్తూ ఇంటి స్థలం మంజూరయింది. ఇల్లు కట్టుకోవాలనే కోరిక నెరవేరనుంది. సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కొనసాగాలి.

– మహ్మద్ సనా, ఇందిరాకాలనీ, ఏలూరు

### సంక్షేమ పథకాలు అందాయి



ఎమ్మెల్యే ఆళ్ల నాని హయాంలో ఈ ఐదేళ్ల కాలంలో నాకు సంక్షేమ పథకాలన్నీ అందాయి. మా పిల్లలకు అమ్మఒడి డబ్బులు వేశారు. జగనన్న విద్యాదీవెన, మాకు వైఎస్సార్ ఆసరా డబ్బులు అందాయి. ఇంటి స్థలం కూడా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. ఈ ప్రభుత్వం ఉంటేనే మాలాంటి పేదలకు మంచి జరుగుతుంది.

– దుక్కా సన్యాసమ్మ, ఇందిరా కాలనీ

### రిజిస్ట్రేషన్ పట్టా ఇచ్చారు



గతంలో ఏ ప్రభుత్వంలోనూ ఇలాంటి మంచి జరగటం నేను చూడలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక నాకు ఇంటి స్థలం మంజూరు చేశారు. ఇటీవలే ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ చేయించి మరీ ఇచ్చారు. ఏదైనా ప్రభుత్వ సేవలు కావాలంటే గ్రామ సచివాలయానికి వెళితే పనులు ఇట్టే అవుతున్నాయి. మండల కేంద్రానికి వెళ్లే బాధ తప్పింది.

– ఇల్లా వెంకటలక్ష్మి, 13వ డివిజన్

### ఎమ్మెల్యే నానితోనే అభివృద్ధి



ఎమ్మెల్యే ఆళ్ల నానితోనే నగరం అభివృద్ధి చెందుతుంది. మా 13వ డివిజన్‌లో రూ.కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించారు. తమ్మిలేరు వరద ముంపు, తాగునీటి, రోడ్ల సమస్యలను పరిష్కరించటంలో కొంతవరకు సక్సెస్ అయ్యాం. రాబోయే కాలంలో పూర్తిస్థాయి అభివృద్ధికి కృషి చేస్తాం.

– నిడికొండ నరేంద్ర, వైఎస్సార్ సీపీ నగర యువజన అధ్యక్షుడు

# ఉత్సాహంగా సునీల్ కుమార్ నామినేషన్

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ వైఎస్సార్ సీపీ నేతలు, శ్రేణుల ఉత్సాహపూరిత వాతావరణంలో తన నామినేషన్‌ను దాఖలు చేశారు. తొలుత తీన్మార్ డప్పులు, డీజేలు, భారీగా బాణసంచా కాల్చుతూ ఏలూరు నగరంలోని ప్రధాన రహదారుల గుండా పాదయాత్ర నిర్వహించారు. జై జగన్ నినాదాలు, జై సునీల్‌కుమార్ నినాదాలతో యువత ఉత్సాహంగా మోటారు సైకిళ్లతో ర్యాలీగా సాగారు. సునీల్‌కుమార్ ఏలూరు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్నవెంకటేష్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్, నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోరుముచ్చు గోపాల్‌యాదవ్, పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాడు వెంకట రమణ, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, ఏలూరు డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, బీసీ నేతలు లాకా వెంగళరావు యాదవ్, ఏలూరులోని బీసీ సంఘాల నాయకులు, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్, కార్పొరేటర్లు జిజ్జువరపు విజయనిర్మల, పాలిమేర దాసు, యర్రంశెట్టి సుమన్, పార్టీ శ్రేణులు ఉన్నారు.



సునీల్ కుమార్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలు



కలెక్టరేట్ వద్ద సునీల్ కుమార్‌తో ఎమ్మెల్యేలు నాని, అబ్బయ్యచౌదరి, నాయకులు



జూట్‌మిల్లు సెంటరులో జ్యోతిరావుపూలేకు నివాళులర్పిస్తున్న సునీల్ కుమార్



ర్యాలీలో సునీల్ కుమార్, మంత్రి నాగేశ్వరరావు, ఎంపీ శ్రీధర్, ఎమ్మెల్యే డీఎన్నార్



ర్యాలీలో పాల్గొన్న నాయకులు ఘంటా ప్రసాదరావు, పీవీ రావు, బొద్దాని శ్రీనివాస్



వైఎస్సార్ సీపీ స్టార్ క్యాంపెయినర్



నామినేషన్ కార్యక్రమంలో ఆనందంతో నృత్యం చేస్తున్న కార్పొరేటర్లు

### టెన్త్ టాపర్స్‌కు సన్మానం



విద్యార్థులను సన్మానించిన ఉపాధ్యాయులు

ఏలూరు రూరల్ : పది పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చూపిన మాదేపల్లి పాఠశాల విద్యార్థులను హెచ్‌ఎం ఎస్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. స్కూల్ స్థాయిలో మొదట మూడు స్థానాల్లో నిలిచిన జీఎల్ఎస్ కృష్ణ (573), వై నేహ (570), బి.అభిలాష్ (540)లకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఉపాధ్యాయులు పువ్వుల అంజనేయులు టాపర్లను కొనియాడారు.

### ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి క్రైస్తవుల మద్దతు



అబ్బయ్యచౌదరిని అభినందిస్తున్న దృశ్యం

ఏలూరు రూరల్ : వైఎస్సార్ సీపీ దెందులూరు నియోజకవర్గం అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరికి క్రైస్తవులు మద్దతు తెలిపారు. సోమవారం రాత్రి వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పీవీరావు ఆధ్వర్యంలో మాదేపల్లిలో యోరూషలేం ప్రార్థన మందిరం ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాస్టర్ పీవీ రాజు మాట్లాడుతూ అబ్బయ్యచౌదరి హయాంలో దెందులూరు నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. అబ్బయ్యచౌదరిని గజమాలతో అభినందించారు. పీవీ సాయిబాబా, మండల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

**ఏసీ బస్సులు..**

| బస్సు రూటు | సమయం | అందుబాటులో ఉన్న సీట్లు |
|---|---|---|
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర) | 21.00 | 26 |
| ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి) | 22.30 | 33 |
| ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి) | 22.00 | 39 |
| ఏలూరు - తిరుపతి(ఇంద్ర) | 19.00 | 22 |

**సూపర్ లగ్జరీ**

| బస్సు రూటు | సమయం | సర్వీస్ నంబర్ | అందుబాటులో ఉన్న సీట్లు |
|---|---|---|---|
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ | 21.45 | 4820 | 30 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ | 21.15 | 48202 | 29 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట | 19.30 | 4796 | 28 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం | 19.45 | 4798 | 21 |
| ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం | 20.15 | 4802 | 26 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం | 20.30 | 4800 | 24 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం | 21.00 | 4804 | 14 |
| ఏలూరు -ఈసీఐఎల్ | 22.30 | 4814 | 16 |
| ఏలూరు -తిరుపతి | 16.00 | 4830 | 34 |

# ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించండి



వన్‌టౌన్‌లో ప్రచారం చేస్తున్న బొద్దాని శ్రీనివాస్



ఏలూరు 1వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మంచెం మైబాబు

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ జెండా ఏలూరు జిల్లాలో రెపరెపలాడుతుందని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి అధికారం చేపట్టటం ఖాయమని ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్, పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్ అన్నారు. కార్పొరేటర్, ఏలూరు స్మార్ట్‌సిటీ మాజీ చైర్‌పర్సన్ బొద్దాని అఖిల ఆధ్వర్యంలో నవాబ్‌పేట, మారుతీనగర్‌లో మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. బొద్దాని ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి, ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను గెలిపించాలని అభ్యర్థించారు.

- ఏలూరు ఒకటో డివిజన్‌లో కార్పొరేటర్ ఆరేపల్లి రాధిక, పార్టీ నాయకులు ఆరేపల్లి సత్తిబాబు ఆధ్వర్యంలో పార్టీ క్లస్టర్-3 అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు గడపగడపకూ వెళ్లి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో వీవర్స్ సొసైటీ చైర్మన్ కొల్లిపాక సురేష్, పార్టీ నాయకులు వీరంకి గిరి, యార్లగడ్డ నాగు, పల్లి శ్రీనివాసరావు, బోడా దుర్గారావు, జోగులమ్మ తదితరులు ఉన్నారు.